


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 15-11-2022 సంపుటి : 04 సంచిక : 75 పేజీలు : 4 వెల : రూ 3-00


# అప్రమత్తంగా ఉండాలి.. సీఎం జగన్ కీలక ఆదేశాలు

## ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష



అమరావతి: ఆదాయార్జన శాఖలపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్, అటవీ పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. పన్ను చెల్లింపుదారులకు అధికారులు మరింత అవగాహన కల్పించాలని, చెల్లింపుల ప్రక్రియను మరింత సౌలభ్యంగా చేయాలని సీఎం సూచించారు. అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రేడ్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. "నియంత్రణ చర్యల వల్ల మద్యం వినియోగం గణనీయంగా తగ్గింది. రేట్లు పెంచడం వల్ల కూడా మద్యం వినియోగం తగ్గింది. అక్రమ మద్యం తయారీపై ఎస్ఈబీ(స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) ప్రత్యేక దృష్టి సారించాలి" అని సీఎం అన్నారు. శాశ్వత భూహక్కు, భూ సర్వే కార్యక్రమం చేపడుతున్న గ్రామాల్లో.. వార్డుల్లో...సబ్ రిజిస్ట్రార్ భవనం, సేవలు వంటి వాటిపై అవగాహన కలిగించాలని అధికారులను సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఈ దిశగా ఓరియెంటేషన్ అందించాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో.. ఏఏ రకాల డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్న విషయాలపై ప్రజలకూ అర్థమయ్యేలా వివరించాలని సీఎం సూచించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాను అప్‌గ్రేడ్ చేయాలని సీఎం ఆదేశించారు. నాన్ ఆపరేషనల్ మైన్స్‌పై మరింత దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న మైనింగ్ ఏరియాలో కార్యకలాపాలు మొదలయ్యేలా చూడాలని సీఎం జగన్ అన్నారు.

# కేరళలో విజయన్ సర్కార్‌కు ఎదురు దెబ్బ..

## గవర్నర్‌కు హైకోర్టు కీలక ఆదేశాలు



తిరువనంతపురం: కేరళలో గవర్నర్ వర్సెస్ ప్రభుత్వ వ్యవహారం మరో మలుపు తిరిగింది. హైకోర్టులో పినరయి విజయన్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. ఫిషరీస్ మరియు ఓషన్ స్టడీస్ యూనివర్సిటీకి వీసీని నియమించడాన్ని తప్పుబడుతూ ప్రభుత్వ ఆదేశాలను సోమవారం పక్కపెట్టింది ఉన్నత న్యాయస్థానం. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) రెగ్యులేషన్స్ 2018 ను ఉల్లంఘించేదిగా ఆ నియామకం ఉందన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఈ మేరకు యూజీసీ మార్గదర్శకాల ప్రకారం కొత్త వీసీని నియమించాలని ఛాన్సలర్ ఆఫ్ వర్సిటీస్ అయిన గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ను ఆదేశించింది. కేరళ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్ మరియు ఓషన్ స్టడీస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఈమధ్యే డాక్టర్ రిజీని నియమించింది కేరళ ప్రభుత్వం. అయితే ఆ నియామకం చెల్లుబాటు కాదని, యూజీసీ మార్గదర్శకాలను ఉల్లంఘించేదిగా ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్ మణికుమార్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. ఇక.. ఏపీజే అబ్దుల్ కలాం టెక్నాలజీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకాన్ని సైతం సుప్రీంకోర్టు తన దేశాలతో రద్దు చేసింది. యూజీసీ రూల్స్ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వ కమిటీ మూడు పేర్లను గవర్నర్‌కు ప్రతిపాదనగా పంపాల్సి ఉంటుంది. అయితే కలాం యూనివర్సిటీకి మాత్రం ఒకే ఒక్క పేరు ప్రతిపాదించింది కేరళ ప్రభుత్వం. ఆపై తొమ్మిది యూనివర్సిటీల వీసీలను తప్పుకోవాలని గవర్నర్ ఆరిఫ్ ఖాన్ ఆదేశించడం.. కేరళ ప్రభుత్వంతో జరుగుతున్న జగడం తెలిసిందే. ఈ నెల ప్రారంభంలో, గవర్నర్‌ను విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా తొలగించడానికి ఆర్డినెన్స్ తీసుకురావడానికి కేరళ రాష్ట్ర కేబినెట్ ఓటు వేసింది.

# చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైఎస్ జగన్



అమరావతి: నేడు బాలల దినోత్సవం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.'చదువు, విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి. సమాజ వికాసానికి వారే పట్టుకొమ్మలు. ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలి. చిన్నారులందరికీ బాలలదినోత్సవ శుభాకాంక్షలు' అని ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# అమరావతి కేసు విచారణ 28కి వాయిదా



ఢిల్లీ: అమరాతి కేసు విచారణను సుప్రీంకోర్టు 28కి వాయిదా వేసింది. విభజన కేసులను వేరుగా విచారించాలని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది సంఘ్వీ కోరారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదన్న హైకోర్టు తీర్పును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పుపై స్టే విధించాలని ఏపీ ప్రభుత్వం పిటిషన్‌లో కోరింది. రద్దు చేసిన చట్టాలపై తీర్పు ఇవ్వడం సహేతుకం కాదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యాంగం ప్రకారం మూడు వ్యవస్థలు తమ తమ అధికార పరిధుల్లో పని చేయాలి. శాసన, పాలన వ్యవస్థ అధికారాలలోకి న్యాయవ్యవస్థ చొరబడటం రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు విరుద్ధం. తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించుకోవడం అనేది సమాఖ్య వ్యవస్థకు నిదర్శనం అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# లోకేష్ వ్యవసాయం గురించి మాట్లాడటం మన కర్మ: మంత్రి కాకాణి

నెల్లూరు జిల్లా: ప్రభుత్వంపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, లోకేష్ వ్యవసాయం గురించి మాట్లాడటం మన కర్మ అంటూ ఎద్దేవా చేశారు. బుడ బుక్కల పవన్ పగటివేషాలు వేస్తున్నాడు. ఏపీకి చంద్రబాబు, పవన్ రాహు కేతువుల్లా దాపురించారు. ప్రభుత్వంపై బురదజల్లడమే ఈనాడు పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. "చంద్రబాబు హయాంలో కరువు విలయతాండవం చేసింది. మండలాలకు మండలాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. జలాశయాలు ఎడారులను తలపించాయి. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో కరువు అనే మాటే లేదు. సంక్షేమానికి ప్రకృతికూడా సహకరిస్తోంది. క్రమం తప్పకుండా వర్షాలు కురుస్తున్నాయి. సాగునీటి సమస్యలే తలెత్తలేదు. పచ్చ మీడియా తప్పుడు రాతలు రాస్తోంది. రామోజీరావు లాంటి వ్యక్తి దిగజారి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. పత్రికలు పారదర్శకంగా ఉండాలి. ఎవరెన్ని కుట్రలు చేసినా రైతులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది. వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తాం" అని మంత్రి కాకాణి స్పష్టం చేశారు.



# బీజేపీ డబుల్ గేమ్

## పవన్..జగన్ మధ్య మోడీ



విశాఖపట్టణం, నవంబర్ 14, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ డబుల్ గేమ్ వ్యూహం అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఒక పక్కన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కొడుకు మాదిరిగా ట్రీట్ చేస్తున్నట్లే కనిపిస్తుంది. జగన్ పట్ల మోడీ ఎప్పుడూ సానుకూలంగా ఉంటారని పలువురు కేంద్ర మంత్రులు కూడా సమయం చిక్కిన ప్రతీసారీ చెబుతుంటారు. దాంతో పాటుగా ఏపీలోని వైసీపీ ప్రభుత్వం అవినీతి, వైఫల్యాలపై మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఛార్జిషీట్లు సిద్ధం చేసి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని తన పార్టీ కోర్ కమిటీ నేతలకు ప్రధాని మోడీ దిశానిర్దేశం చేస్తారు. దాంతో పాటుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సంతకాల సేకరణ కూడా చేయాలని ఆదేశిస్తారు. మోడీ ఏపీ పర్యటనకు రెండు రోజుల ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను తనను కలవాలని పేర్కొంటూ పీఎంఓ నుంచి సమాచారం పంపించడం ఆసక్తికరంగా ఉంటుంది .ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఏకం చేసేందుకు కృషిచేస్తానంటూ పవన్ కళ్యాణ్ చాలా రోజులుగా బహిరంగంగానే చెబుతున్నారు. ఆ క్రమంలో ఆయన టీడీపీకి దగ్గరవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. విశాఖ ఘటన తర్వాత, మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ఆవేశపూరితంగా వైసీపీ నేతలపై వ్యాఖ్యలు చేసిన వెంటనే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వెళ్లి పవన్ కు మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలో చంద్రబాబుకు పవన్ దగ్గర కాకుండా చేయాలనే వ్యూహంతోనే ఇన్నేళ్ల తర్వాత జనసేనానితో మోడీ ప్రత్యేకంగా సమావేశమయ్యారనే అనుమానాలు వస్తున్నాయి. ఒక పక్కన తమ మిత్రుడు అని చెప్పుకుంటూనే.. పవన్ అడిగిన రోడ్ మ్యాప్ ఇవ్వకుండా తాత్సారం చేస్తారు. మరో పక్కన వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ప్రయత్నాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ ను ఆ దారిలో ముందుకు వెళ్లకు ండా బంధం వేయాలనే వ్యూహం ఏదో బీజేపీ చేస్తోందని అపిస్తోందం టున్నారు. మోడీ విశాఖలో పర్యటన కోసం వస్తున్న క్రమంలో ప్రోటో కాల్ ప్రకారం సీఎం జగన్ ఆహ్వానించాలి. అలాగే ఆహ్వానించారు. అలాగే చేశారు. మోడీ సభను సక్సెస్ చేయడం కోసం లక్షలాది మందిని తరలించారు. అయినప్పటికీ.. సభా వేదికపై ఉండేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి జగన్ ఒక్కరికే అవకాశం ఇవ్వడం గమనార్హం. మరో పక్కన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలరింగ్ ఇస్తుంది. విశాఖ పర్యటన సందర్భంగా పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ఆహ్వానించి మరీ అరగంటకు పైగా ఆయనతో మోడీ భేటీ అయ్యారు. విశాఖలో పవన్ కంటే ముందుగా బీజేపీ కోర్ కమిటీ నేతలతో మోడీ సమావేశం షెడ్యూల్ ఉన్నా.. ముందుగా పవన్ తోనే మోదీ భేటీ అయ్యారు. పది నిమిషాలే పవన్ కు ముందుగా సమావేశం ఇచ్చిన మోడీ 35 నిమిషాలు చర్చలు జరిపారు. కానీ.. బీజేపీకి ఎప్పటి నుంచో మిత్రుడిగా ఉన్న పవన్ కళ్యాణ్ అడుగుతున్న రోడ్ మ్యాప్ మాత్రం ఇచ్చారో లేదో తెలియదు. మోడీతో భేటీ సందర్భంగా స్థానిక బీజేపీ నేతలతో జనసేనకు ఉన్న సమస్యల్ని పవన్ కళ్యాణ్ లేవనెత్తినట్లు సమాచారం. అయితే.. ఆ సమస్యల పరిష్కారం గురించి పవన్ వద్ద మోడీ ఏమైనా పెదవి విప్పారా? అనేది మాత్రం బయటకు రావడం లేదు. ఇటీవలి తాజా పరిణామాలతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్– టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు దగ్గర అవుతున్న నేపథ్యంలో మోదీ ఏం మాట్లాడారనేది తెలియాలంటే వారిద్దరిలో ఎవరో ఒకరైనా బయటకు చెప్పాల్సి ఉందిమిత్రుడు పవన్ ను చాలా ఏళ్ల తర్వాత కలుసుకునేందుకు ప్రధాని మోడీ అవకాశం అయితే.. ఇచ్చారు.. కానీ భేటీ సందర్భంగా పవన్ చెప్పిన విషయాలపై ఆయన అంతగా స్పందించలేదనే అనుమానాలు వస్తున్నాయి. మోడీతో భేటీ తర్వాత బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్ మీడియాతో తాను చెప్పదలచుకున్న 'ఎనిమిదేళ్ల తర్వాత మోడీతో భేటీ అయ్యాను. ఒక ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన మీటింగ్. ఏపీలోని అన్ని విషయాలు మోడీ అడిగి తెలుసుకున్నారు. ఏపీకి మంచి రోజులు రానున్నాయనే విశ్వాసం పెరిగింది.' అని చెప్పారు. అయితే.. మీడియా ప్రతినిధులు అడగబోయిన ప్రశ్నలకు జవాబు చెప్పకుండానే పవన్ అక్కడి నుంచి వెళ్లిపోవడం ఈసారి విశేషం. మీడియా ప్రతినిధులు ఎప్పుడు ఏ ప్రశ్నలు వేసినా ఓపిగ్గా విని సమాధానాలు చెప్పే పవన్ కళ్యాణ్ ఈ సారి అందుకు విరుద్ధంగా వ్యవహరించడం కొట్టొచ్చినట్లు కనిపించింది. పైగా మీడియా సమావేశం సందర్భంగా పవన్ కళ్యాణ్ ముభావంగా ఉన్నారని చెబుతున్నారు. ఇటీవల విశాఖలో జరిగిన పరిణామాలపై ప్రధానికి వివరించారా? అన్న ప్రశ్నకు సమాధానం దాటవేయడమే కాకుండా.. ఇవన్నీ త్వరలో తెలియజేస్తానని మీడియా సమావేశాన్ని ముగించుకుని పవన్ కళ్యాణ్వెళ్లిపోయిన తీరుచూస్తే పవన్ కళ్యాణ్ విషయంలో మోడీ ఏవిధంగా వ్యవహరించారో అనే అనుమానాలు వస్తున్నాయంటున్నారు.

# జీ 20కు ప్రధాని... రిషితో భేటీ కానున్న మోడీ

న్యూఢిల్లీ, నవంబర్ 14, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ-20 సదస్సులో భాగంగా రెండురోజులపాటు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. నవంబర్ 15, 16 తేదీల్లో జరిగే జీ-20 సదస్సు కోసం ఇప్పటికే ఇండోనేషియాలోని బాలీలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ పర్యటన కోసం ప్రధాని మోడీ సోమవారం బాలీకి బయలుదేరనున్నారు. జీ20 సదస్సులో భాగంగా 10 మంది ప్రపంచ అధినేతలతో ప్రధాని మోడీ సమావేశం కానున్నారు. బిజీబిజీగా కొనసాగే టూర్‌లో.. ప్రధాని మోడీ బాలీ ద్వీపంలో సుమారు 45గంటలపాటు ఉండనున్నారు. ఈ సందర్భంగా మోడీ దాదాపు 20 భేటీల్లో పాల్గొననున్నట్లు సమాచారం. జీ20 సదస్సులో పాల్గొన్న అనంతరం ప్రధాని మోడీ అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మోడీ బ్రిటన్ నూతన ప్రధాని రిషి సునాక్‌తోనూ భేటీ అయ్యే అవకాశాలున్నాయి. జీ20 సదస్సులో భాగంగా ఆహారం, ఇంధన భద్రత, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అండ్ హెల్త్ వంటి మూడు కీలక సమావేశాల్లో ప్రధానమంత్రి పాల్గొంటారని భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ, ఇంధనం, పర్యావరణం, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి అంశాలపై మోదీతోపాటు ఇతర నేతలు చర్చిస్తారని అన్నారు. దీంతోపాటు ప్రధాని మోడీ పలు దేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. ఉ20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఓలఫ్ షోల్జ్‌తోపాటు చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ హాజరుకానున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం ఈ సమావేశాలకు హాజరు కావడం లేదని సమాచారం. ప్రపంచంలో శక్తిమంతమైన కూటమిగా పేరుగాంచిన జీ-20 నిర్వహణ బాధ్యతలను డిసెంబరు 1న ఇండోనేషియా నుంచి భారత్ స్వీకరించనుంది. దీనికి సంబంధించిన లోగో, వెబ్‌సైట్‌ను ఇటీవలే ప్రధాని మోడీ ఆవిష్కరించిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

మంగళవారం 15-11-2022

## రూపాయి తగ్గుతోందా.. డాలర్ పెరుగుతోందా

అంతర్జాతీయ స్థాయిలో రూపాయి విలువ రోజు రోజుకీ పడిపోతుంది. అంతర్జాతీయ స్థాయిలో రూపాయి మారకం విలువ అసలు పెరగదు అనే ఆలోచనతో ఉన్నవారు చాలా మంది ఉన్నారు. కానీ ఇప్పుడు ఆలోచన మార్చుకునే సమయం వచ్చింది. అంతర్జాతీయంగా రూపాయి మారకం విలువ పెంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తగిన చర్యలు తీసుకుంటుంది. నేపాల్ మరియు భూటాన్ కి భారత్ జరిపే వాణిజ్య వ్యాపారాలకు రూపాయిల్లో చెల్లింపులు చేస్తుంది. ప్రస్తుతం రష్యాతో జరిపే ఎగుమతులు మరియు దిగుమతులపై భారత్ రూపాయిల్లోనే చెల్లింపులు జరుపుతుంది. అయితే అంతర్జాతీయంగా వాణిజ్య వ్యవహారాలకు ఏ దేశానికైనా రూపాయిల్లో చెల్లింపులు జరపడానికి ఆర్బీఐ ప్రయత్నాలు జరుపుతుంది. డాలర్స్ లో వాణిజ్య వ్యాపారాలు చెల్లింపులు జరుగుతున్నాయి. అది కాస్త ఇండియన్ కరెన్సీ లో చెల్లించడానికి చర్యలు చేస్తుంది. రష్యా, ఫ్రాన్స్ తో కలిపి ఇప్పటికే 12 దేశాలు భారత్ తో వ్యాపారం చేయడానికి ఇండియన్ కరెన్సీ విధానాన్ని అంగీకరించాయి. ఒకవేళ ఆర్బీఐ ప్రయత్నాలు విజయవంతమైతే ఇప్పటి నుండి అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలు డాలర్స్ లో కాకుండా ఇండియన్ కరెన్సీలో జరుగుతుంది.ప్రపంచ మానవాళికి దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉంది. కోవిడ్-19 విపత్తు పూర్తిగా సమసిపోక ముందే ఉక్రెయిన్-రష్యా యుద్ధం రావడం, యుద్ధం కొనసాగుతున్న వేళ డాలర్ విలువ పెరగడం (రూపాయి విలువ నేల చూపులు చూడడం) వెంట వెంటనే జరిగి పోతున్నాయి. ఈ మూడు సంక్షోభాలతో మానవాళి అనేక అవస్థలను పడుతున్నది. ఇలాంటి విపత్తులను అనుభవిస్తున్న ప్రపంచ మానవాళి జీవనశైలి సమూల మార్పులకు లోనవుతున్నది.:కరోనా విజృంభణతో వ్యక్తుల నుంచి వ్యవస్థల వరకు, కుటుంబం నుంచి సమాజం వరకు, దేశం నుంచి ప్రపంచ దేశాల వరకు మానవ జీవనశైలి కుదుపులకు లోనైంది. ప్రపంచ దేశాలు ఆర్థిక, సామాజిక, సంస్కృతికి మార్పులతో అతలాకుతలం అయ్యింది. కొడుక్కు తల్లితండ్రులు, తాతకు మనుమడు, మనిషికి మనిషే శత్రువన్నట్లు భౌతిక దూరాల అనివార్యత ఏర్పడింది. కుటుంబ ఆదాయం కరగడం, ఉద్యోగ ఉపాధులు ఊడడం, వేతనాల్లో తీవ్ర కోతల వాతలు పడడం, విద్యాలయాలకు తాళాలు పడడం, లాక్డైన్ నియమాలతో ఇంటికి పరిమితం కావడం, పరిశ్రమలు మూతపడడం, ఎగుమతి దిగుమతులు తరగడం లాంటి అనేక అవాంతరాల నడుమ మానవ జీవితాలు అత్యంత ప్రమాదకరంగా మారడం చూసాం, అనుభవించాం. కరోనా విపత్తుతో ప్రపంచ సగటు జిడిపీ 3.4 శాతం వరకు పడిపోవడంతో ఆర్థిక మాంద్యం గమనించాం. కోవిడ్ కోరల్లో చిక్కి 214 మిలియన్ల ఉద్యోగాలు పోవడం, అందులో 62 మిలియన్ల పర్యాటరంగ ఉద్యోగాలు పోవడం జరిగింది. కరోనా విపత్తుతో 7 శాతం వరకు ప్రపంచ వాణిజ్యం తగ్గడం, 25 శాతం వ్యాపార రెవెన్యూ పడిపోవడం, 11 శాతం శ్రామికులు ఉపాధులు కోల్పోవడం, 4 శాతం వ్యాపారాలు నష్టాలతో మూత పడడం, 55 శాతం వ్యాపారాలు ప్రభావితం కావడం జరిగిపోయింది. గోరుచుట్టుపై రోకలి పోటులా కోవిడ్-19 అలలు కరుగుతున్నాయని మనిషి మహా ఊరట చెందుతున్న తరుణంలో మరో పిడుగు లాంటి ఉక్రెయిన్‌పై రష్యా మూకుమ్మడి దాడి ప్రచండ యుద్ధంగా గత 8 నెలలుగా కొనసాగుతున్నది. కరోనా కాటు నుంచి తేరుకోక ముందే దెబ్బ మీద దెబ్బలా ఈ రెండు దేశాల మధ్య జరుగుతున్న ఈ యుద్ధం నేడు ప్రపంచ దేశాల నలుమూలల ఉన్న మానవాళి సాధారణ జీవనాన్ని ప్రమాదంలోకి నెట్టింది. ఉక్రెయిన్ రష్యా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు, వంట నూనెలు, ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకుల ధరలు చుక్కలను తాకడం, స్టాక్‌మార్కెట్ కుదుపులతో ద్రవ్యోల్బణం పెరగడం, దేశ ఆర్థిక మాంద్యాలకు లోనుకావడం జరుగుతోంది. ఈ యుద్ధంతో ప్రత్యక్షంగా మారణహోమం, క్షతగాత్రుల ఆక్రందనాలు, బారులు తీరిన మిలియన్ల వలసలు, పర్యావరణ విధ్వంసాలు, మౌలిక వసతుల నష్టాలు, మానవాళి సంక్షోభాలు పుట్టుకొచ్చాయి. "భారత రూపాయిల్లో అంతర్జాతీయ వాణిజ్య పరిష్కారం అంటూ ఖీఃఎ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. దీనికి ఒక వర్గపు ప్రజలు గ్రేట్ డెసిషన్ అని, రూపాయి విలువ బలపడానికి ఇది ఒక గొప్ప నిర్ణయమని అంటే? మరో వర్గపు ప్రజలు అన్ని ఫేక్ మాటలు అని నిప్పులు కక్కుతున్నారు. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలను రూపాయితో చేయాలని ఖీఃఎ గట్టిగా ప్రయత్నిస్తుంది.

# శ్రీ లక్ష్మీకి లైన్ క్లియరేనా

విజయవాడ, నవంబర్ 14, ఆంధ్రప్రదేశ్ కొత్త సీఎస్ గా సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మి నియమితులయ్యే అవకాశాలున్నాయి. ఓబులాపురం మైనింగ్ కంపెనీ కేసులో సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిని నిర్దోషిగా పరిగణించి తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇస్తూ ఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆమెపై ఉన్న అభియోగాలను ధర్మాసనం కొట్టివేసింది. ఓబుళాపరం కేసులో సీబీఐ ఆమెపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి జైలులో గడపాల్సి వచ్చిన సంగతి విదితమే.మైనింగ్ కు పాల్పడిన వారికి ఐఎఎస్ అధికారిగా శ్రీలక్ష్మి సహకరించారన్న ఆరోపణలతో పాటు భారీ ముడుపులు తీసుకున్నారనీ సీబీఐ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే సీబీఐ ఆరోపణల్లో సాక్ష్యాధారాలు లేనందున ఆమెపై అభియోగాలన్నింటినీ కోర్టు కొట్టివేస్తూ ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చింది. 1988 బ్యాచ్‌కు చెందిన శ్రీలక్ష్మి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గనుల శాఖ కార్యదర్శిగా పనిచేశారు. గనుల కేటాయింపులో ఆయాచిత లబ్ధి కలిగించారన్న ఆరోపణలతో అరెస్టయి, దాదాపు ఏడాది పాటు జైల్లో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత శ్రీలక్ష్మి తెలంగాణ కేడర్‌లో ఉన్నారు. తెలంగాణ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లాలని దరఖాస్తు చేసుకోగా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఏపీ కేడర్‌కు రాగానే ఆమెకు పురపాలకశాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు.పురపాలకశాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మికి లెవెల్ 15కి ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఆ శాఖలోనే ముఖ్య కార్యదర్శిగా నియమించింది.



వాటిని రెగ్యులర్ ప్రమోషన్లుగానే పరిగణించారు. ఆమెపై పెండిం గ్‌లో ఉన్న కోర్టు కేసుల్లో వెలువడే నిర్ణయాన్ని బట్టి పదోన్నతి కొనసాగింపు ఉంటుందని అప్పటి ఉత్త ర్వుల్లో ప్రస్తావించారు. దాన్ని అడ్‌హాక్ ప్రమోషన్‌గా పేర్కొన్నారు. తాజాగా హైకోర్టు తీర్పుతో ఆమె ఏపీ చీఫ్ సెక్రటరీగా నియమితులు అయ్యేందుకు అడ్డంకులు తొలగి పోయాయనే చర్చ జరుగుతోంది.కాగా...ఈ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు క్లీన్‌చిట్ ఇవ్వడంతో శ్రీలక్ష్మి ఏపీ చీఫ్ సెక్రటరీగా నియమితులు అయ్యేందుకు అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయని చెప్పుకోవచ్చు.నిజానికి కేంద్ర కాబినెట్ సెక్రటరీ స్థాయికి ఎదగాల్సిన శ్రీలక్ష్మిపై, సీబీఐ కేసు వల్ల ఆమె కెరీర్ ఒకింత వెనుకబడిందనే చెప్పాలి. ఏపీ సీఎస్ రేసులో మరో సీనియర్ ఐఏఎస్ జవహర్‌రెడ్డి ఉన్నప్పటికీ, సీఎం జగన్ శ్రీలక్ష్మి వైపే ఉంటుందని అధికార వర్గాల్లో జరుగుతోంది. ప్రస్తుత ఏపీ చీఫ్ సెక్రటరీ సమీర్‌శర్మ పదవీకాలం ఈ నెలతో ముగియనుంది. ఇప్పటికే పొడిగింపుపై పనిచేస్తున్న సమీర్‌కు, ఇక పొడిగింపు అవకాశాలు దాదాపు లేవనే చెప్పాలి. దానితో సీఎం జగన్ ఏరికోరి తెలంగాణ కేడర్ నుంచి ఏపీకి తెచ్చుకున్న.. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మికి, సీఎస్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదా కూడా అడహక్ పద్ధతిలో ఇవ్వడాన్ని బట్టి చూస్తే ఏపీ సీఎస్ గా శ్రీలక్ష్మికే ఎక్కువ అవకాశాలున్నాయని అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీలక్ష్మిపై సీబీఐ పెట్టిన సెక్షన్లు చెల్లవంటూ, హైకోర్టు సింగిల్ జడ్జి ఆమెకు క్లీన్‌చిట్ ఇవ్వడంతో ఆమెపై ఎలాంటి కేసులు లేనట్లే లెక్క. నిబంధనల ప్రకారం సీబీఐ కేసులపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును, అదే కోర్టు ఫుల్‌బెంచ్‌లో సవాల్ చేయడానికి అవకాశాలు లేవు, సీబీఐ ఈ తీర్పును సవాల్ చేయాలనుకుంటే సుప్రీం కోర్టుకే వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ నెలలో రిటైరయ్యే సీఎస్ సమీర్‌శర్మ స్థానంలో, శ్రీలక్ష్మి సీఎస్ కావటం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక సీబీఐ హైకోర్టు శ్రీలక్ష్మికి క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లినా కూడా, హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును అనుసరించి, ఆమెను సీఎస్‌గా నియమించడానికి అది అవరోధం కాదని అంటున్నారు. సీబీఐ ఒకవేళ సుప్రీంకోర్టుకు వెళితే, 'సుప్రీంకోర్టు తీర్పు మేరకు భవిష్యత్తు పరిణామాల ప్రకారం నిర్ణయం తీసుకుంటామన్న' నిబంధనలతో" శ్రీలక్ష్మిని సీఎస్ గా నియమిస్తూ ప్రభుత్వం జీఓ ఇచ్చే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు.

## బీటి పత్తి విత్తనాల కథ కంచికేనా

అనంతపురం, నవంబర్ 14, వినాశకర తెగుళ్లు, పురుగుల నుంచి పత్తి పంటను రక్షించే ఉద్దేశంతో రెండు దశాబ్దాల క్రితం దేశంలోకి ప్రవేశించిన బిటి విత్తనాల పని ఇక అయిపోయిందని చెబుతున్నారు. బాసిల్లస్ తురింజన్సిస్ (బిటి)తో జన్యుపరంగా మార్పిడి చేసే టెక్నాలజీని అమెరికాకు చెందిన మోన్‌శాంటో సంస్థ ప్రపంచం మీదికి వదిలింది. భారీ మొత్తంలో రాయల్టీలను, ట్రేట్ వాల్యూలను ముక్కుపిండి వసూలు చేసింది. కాగా ఆ విత్తనాలు తెగుళ్లు, పురుగు నుంచి పంటను రక్షించడం మాట అటుంచి, కొత్త కొత్త తెగుళ్లకు, పురుగుకు, వైరస్‌కు కారణమవుతోంది. పంటకు అంతుబట్టని తెగుళ్లు వ్యాపించడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దీనికితోడు కల్తీ, నకిలీ, నాసిరకం సీడ్ మూలంగా విత్తనాలు మొలకెత్తక, మొలకెత్తినా పూత, పిందె లేక, పంట ఎదగక నష్టాలు చవి చూస్తున్నారు.బిటిలో బిటి-1, బిటి-2.. రెండు రకాల విత్తనాలకు అనుమతులున్నాయి. ఇప్పుడు బిటి-2 విత్తనాలే నూటికి నూరు శాతం చెలామణిలో ఉన్నాయి. బిటి టెక్నాలజీ వచ్చిన మొదట్లో పత్తికి ఆశించే అన్ని రకాల తెగుళ్లనూ ఎదుర్కొంటాయని ప్రచారం చేశారు. అనంతరం ఒక్క శనగపచ్చ పురుగును మాత్రమే ఎదుర్కొంటుందన్నారు. ఎకరానికి 450 గ్రాముల బిటి, 120 గ్రాముల నాన్-బిటి విత్తనాలను వేయాలన్నారు. రెండు రకాల విత్తనాలనూ రైతులకు ఇవ్వాలి. బిటి పంటను పురుగు ఆశించకుండా రిఫ్యూజ్ క్రాప్ కింద నాన్-బిటి వేయాలని సిఫారసు చేశారు. ముందుగా నాన్-బిటికి పురుగులు వ్యాపిస్తాయి. అది బిటి విత్తనాల్లో కొంత కాలం వ్యాధి నిరోధక శక్తి (రెసిస్టెన్స్)కి తోడ్పడుతుంది. కానీ విత్తనాలు అమ్ముకోవడమే తప్ప రిఫ్యూజ్ క్రాప్ వేయమని రైతులకు కంపెనీలు చెప్పలేదు. వ్యవసాయశాఖ సైతం రైతులకు తగిన సూచనలు ఇవ్వలేదు. అధిక దిగుబడి పేరిట ఎకరాకు రెండు మూడు బిటి సీడ్ ప్యాకెట్లను రైతులు వేశారు. దాంతో కొన్నేళ్లకే తెగుళ్లు పత్తిని ఆశిస్తున్నాయి. గులాబీ కాయతొలుచు పురుగు, పొగాకు లద్దె పురుగు, పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ, తామర వంటివి వ్యాపించి పంటను సర్వనాశనం చేస్తున్నాయి. రిఫ్యూజ్ క్రాప్ వేయకపోవడం వలన దుష్పరిణామాలు తలెత్తుతున్నాయంటూ కేంద్రం 450 గ్రాముల బిటి సీడ్‌లోనే కనీసం 5 శాతానికి తగ్గకుండా, గరిష్టంగా 10 శాతానికి మి?ంచకుండా నాన్-బిటి సీడ్‌ను కలిపి అమ్మాలంది. ఇది విత్తన కంపెనీల అక్రమాలకు అనూకూలంగా తయారైందని ఆరోపణలొస్తున్నాయి. నాన్-బిటి విత్తనాలను ఎక్కువ మోతాదులో కలిపి అమ్మారని, అందుకే మొక్కలు రాలేదని, విత్తనాలు ఫెయిల్ అయ్యాయని రైతుల నుంచి ఫిర్యాదులందుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆందోళనలు జరుగుతున్నాయి. మరికొన్ని జిల్లాల్లోనూ రైతుల్లో అనుమానాలు రేకెత్తాయి. బిటి విత్తనాలు మొలకెత్తకపోవడానికి, పంట ఎదగపోవడానికి, తెగుళ్లు వ్యాపించడానికి వర్షాభావం, అధిక వర్షాలు, డ్రై-స్పెల్స్ కారణమని సీడ్ కంపెనీలు తప్పించుకుంటున్నాయి. ప్రభుత్వమూ వంత పాడుతోంది. గతేడాది ఖరీఫ్‌లో 'కావేరి' విత్తనాలు ఫెయిల్ కాగా ఇప్పటి వరకు ఆ సంస్థపై ఎలాంటి చర్యలూ లేవు. ఇప్పుడు 'అకిర' విత్తనాలు ఎక్కువగా ఫెయిల్ అయ్యాయని ఫిర్యాదులొస్తున్నాయి. ఇదిలా ఉండగా అనుమతుల్లేని బిటి-3 విత్తనాల అమ్మకాలూ సాగుతున్నాయి. పత్తి పండే ప్రాంతాల్లో కొన్ని చోట్ల 70 శాతం వరకు ఈ విత్తనాలే వేశారు. కలుపు మందు కొట్టినా మొక్కలు బతుకుతాయని, కూలీల ఖర్చు మిగులుతుందని, అధిక దిగుబడి వస్తుందని ప్రచారం చేసి రైతులను ఆకట్టుకుంటున్నారు. గుంటూరు లాం ఫాం కాటన్ ప్రిన్సిపల్ సైంటిస్టు ఎం సుధారాణిని సంప్రదించగా, బిటి టెక్నాలజీ ఫెయిల్ అయినట్లు గుర్తించలేదన్నారు. గులాబీ, ఇత్యాది పురుగు విషయంలో మాత్రం వైఫల్యం ఉందని తెలిపారు. వంద రోజులు మాత్రమే మొక్కలో 'బిటి' సామర్థ్యం ఉంటుందన్నారు. సీజన్‌ను సరిగ్గా పాటించట్లేదని చెప్పారు. పంట తీశాక పొలాలను కొన్ని నెలలు ఖాళీగా ఉంచడమో లేదంటే ఇతర పంటలు వేయడమో చేయాలన్నారు. ఈ పద్ధతి పాటించకపోవడం వల్లనే అనర్థాలొస్తున్నాయని వివరించారు. బిటి విత్తనాల్లో నాన్-బిటి విత్తనాలు కలపాలన్న కేంద్ర ఆదేశాలు విధాన నిర్ణయమన్నారు.

## నేతల్లోనే లోపమా....

విశాఖపట్టణం, నవంబర్ 14, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో ఒకప్పుడు బీజేపీకి ఒక్క సీటే ఉండేది. ఇప్పుడు గుజరాత్ , కర్ణాటకల్లో తిరుగులేని రాజకీయాధికారం సాధిస్తున్నాం. కానీ ఏపీలో మాత్రం ముందడుగు వేయలేకపోయాం " అని ప్రధాని మోదీ ఏపీ బీజేపీ కోర్ కమిటీతో జరిగిన సమావేశంలో వ్యాఖ్యానించారు. నిజమే.. బీజేపీ ఒకప్పుడు దేశవ్యాప్తంగా రెండే లోక్‌సభ సీట్లతో ప్రయాణం ప్రారంభించింది. ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లోనూ బలపడుతోంది. కానీ ఏపీలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా పరిస్థితి మారింది. ఎందుకిలా జరుగుతోంది ? లోపం రాష్ట్ర నాయకుల్లో ఉందా ? జాతీయ పార్టీ ప్రయోజనాల కోసం ఏపీ బీజేపీని కేంద్ర నాయకులు ఎదగకుండా చేస్తున్నారా ?ఉమ్మడి రాష్ట్రంలో బీజేపీకి కొంత మేర బలం ఉండేది. అయితే సీట్లుగా మారే బలం మాత్రం చాలా తక్కువ. బలమైన లీడర్? ఉన్న కిషన్ రెడ్డి మాత్రమే గెలుస్తూ వచ్చారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నప్పుడు కొన్ని మెరుగైన సీట్లు వచ్చేవి. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనూ మొదటి ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎక్కువ సీట్లలో టీడీపీకే చాన్సిచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం.. ఒంటరిగా పోటీ చేసి అధికారం సాధించుకుంటామన్నంత బలమైన స్థానానికి వచ్చారు. కానీ ఏపీలో మాత్రం రివర్స్ అయింది. ఒక్కటంటే ఒక్క నియోజకవర్గంలో డిపాజిట్ తెచ్చుకునే బలం లేదు. సొంత బలంతో డిపాజిట్ తెచ్చుకునే నేతలు కూడా లేరు. ఫలితంగా ఏపీలో బీజేపీ నోటా కంటే తక్కువ ఓట్లకు పడిపోయింది. ఏపీ బీజేపీలో బలమైన ప్రజానేతలు లేరు. ఉన్న వారంతా పార్టీ మీద ఆధారపడేవారే. అందుకే విజయం బీజేపీ దగ్గరకు చేరడంలేదు. బీజేపీ మోదీ, షాల చేతుల్లోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారితో బలహీనంగా ఉన్న చోట్ల బలోపేతం చేసుకున్నారు. కానీ ఏపీలో అలా వచ్చి చేరిన వారిని కూడా కోవర్టులనే ముద్ర వేసి దూరంగా పెట్టడంతో మొదటికే మోసం వచ్చింది. చివరికి కన్నా లక్ష్మినారాయణ, ఆదినారాయణరెడ్డి, సీఎం రమేష్ లాంటి నేతలు వచ్చినా బీజేపీలో యాక్టివ్ రోల్ తీసుకోలేకపోయారు. పాతుకుపోయిన నేతలు జనాల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేయలేకపోయారు. ఫలితంగా బీజేపీ ముందడుగు వేయలేకపోతోంది. అయితే ఏపీ బీజేపీ ఎదగలేకపోవడానికి రాష్ట్ర నాయకులే కారణం కాదు.. కేంద్ర నాయకత్వం కూడా అంతే కారణం. ఢిల్లీలో ప్రభుత్వ అవసరాల కోసం.. ఏపీలో ప్రాంతీయ పార్టీలతో పరోక్షంగా అయినా సన్నిహిత సంబంధాలు కొనసాగించడం వల్ల సమస్యలు వస్తున్నాయి. కొన్ని సార్లు టీడీపీతో పొత్తు పెట్టుకోవడం.. కొన్ని సార్లు వైఎస్ఆర్‌సీపీ లాంటి పార్టీలతో అంతర్గత అవగాహనతో పోరాటాలు చేయకుండా ఉండటంతో సమస్య జటిలమవుతోంది. అవకాశాల్ని అందిపుచ్చుకోవడంలో బీజేపీ విఫలమయిందన్న అభిప్రాయాన్ని మోదీ వినిపించారు.. కానీ వైఎస్ఆర్‌సీపీతో ఢిల్లీలో అంత సన్నిహితంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో ఎలా పోరాడాలన్న అంశంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేకపోయారు. విశాఖలో మోదీ సభ జరిగితే.. మొత్తం హడావుడి వైఎస్ఆర్‌సీపీదే. ఎవరూ నిలువరించలేదు. ఆదే సభలో ప్రధాని ప్రసంగించారు. కానీ సమీక్షా సమావేశంలో ఆయన ఇప్పటికైనా జగన్‌పై చార్జ్ తీసుకోవాలని.. గ్రామ గ్రామాన జగన్ వైఫల్యాలు.. నిర్వాకాలపై చార్జ్ షీటు దాఖలు చేసి.. ప్రజల్లో చర్చ పెట్టాలని మోదీ ఆదేశించినట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి ఏపీ బీజేపీ నేతలు కొంత కాలంగా పోరాడుతున్నారు. ఏపీ బీజేపీ పోరాడుతున్నా.. అంతా లైట్ తీసుకోవడానికి కారణం... ఏపీలోని కొంత మంది నేతల తీరు మాత్రమే కాదు.. కేంద్రం కూడా ప్రధాన కారణమే. ప్రధాని మోదీ స్వయంగా ఇలా చార్జ్ తీసుకోవాలని తమ పార్టీ నేతలకు చెప్పారు కానీ.. తాను పల్లెత్తు మాట అనలేదు. ఇక బీజేపీకి వైఎస్ఆర్‌సీపీ వ్యతిరేకమని ప్రజలు ఎలా అనుకుంటారు. అందుకే కేంద్ర బీజేపీనే తెలంగాణలో టీఆర్ఎస్‌ను ఎలా శత్రువుగా ప్రకటించారో అలా ప్రకటించి. కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే..అప్పుడు రాష్ట్ర నేతలు.. ఏదో విధంగా అందుకుంటారు. కేంద్ర బీజేపీ సహకారం లేకపోతే.. ఏపీ బీజేపీ ఎప్పటికీ ఎదగదు. ఇలాగే ఉండిపోతుంది.

## జనసేన శ్రేణుల అందోళన

రాజానగరం జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు కార్యక్రమం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గోదావరి జిల్లాలో జనసేన నాయకులు భారీ నిరసన సెగ వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే రాజనగరం నియోజకవర్గంలో ప్రజల పరిస్థితి ఇంటి స్థలం కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. మాకు ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు అందలేదని ఎవరైనా అడిగితే ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామని చెప్పి స్థానిక ఎమ్మెల్యే మాట్లాడితే కలెక్టర్ గారిని తీసుకొస్తున్నారు ఇప్పటివరకు ప్రజలను మభ్యపెటరు తప్ప కనీసం ఇళ్ల స్థలాల కోసం ఇప్పటివరకు ల్యాండ్ కూడా సేకరించలేదని అన్నారు. రాజనగరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా జగనన్న ఇల్లు లేవు ప్రజలు కన్నీళ్లే కనిపిస్తున్నాయి మరోచోట ఆవ భూముల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారు అవి ఇప్పటికీ మోకాలు పైగా నీరుతో నిండి ఉన్నాయి ప్రజలని ఈ మురికి నీటిలో ముంచి పబ్బం గడుపుకుంటారా. ఇప్పటివరకు మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసం చేసింది చాలు ఇకనైనా ప్రజల్లోకి రండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన రాజానగరం నియోజకవర్గం జనసేన నేత బత్తుల బలరామకృష్ణ అన్నారు.

## సోషల్ ఆడిట్ కు భారీ స్పందన


విజయనగరం, నవంబర్ 14, ఏపీలో వైసీపీ, జనసేనల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వైసీపీ ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేయబోతోంది జనసేన. విజయనగరం జిల్లా గుంకలాంలో జగనన్న ఇళ్లు-పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వైసీపీపై పవన్ విమర్శలతో విరుచుకుపడ్డారు.పథకాలపై సోషల్ ఆడిటింగ్ నిర్వహించి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు సిద్ధమయింది జనసేన. ఇందులో భాగంగా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జగనన్న ఇళ్ల పథకంపై సోషల్ ఆడిట్ ను నిర్వహించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జగనన్న ఇళ్ల కాలనీలు, టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను జనసేన నేతలు పరిశీలించనున్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ విజయనగరం జిల్లా గుంకలాంలోని అతి పెద్ద జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.విజయనగరంలో పాటు రాజమండ్రి, గుంటూరు జిల్లాల్లో జరిగే సోషల్ ఆడిట్ కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ పాల్గొనబోతున్నారు. మరోవైపు ఇప్పటికే 'జగనన్న ఇళ్లు.. పేదలకు కన్నీళ్లు' పేరుతో జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ఎలా అమలవుతున్నాయి? పథకాల్లో లోటుపాట్లు ఏమిటి? పథకాల విషయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారు? తదితర అంశాలపై సోషల్ ఆడిట్ ద్వారా జనసేన సమాచారాన్ని సేకరించనుంది. లోటుపాట్లను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీయడమే ఈ కార్యక్రమం లక్ష్యం.

## గిరిజనులలో విప్లవ స్ఫూర్తి రగిలించిన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా

-నేడు ఆయన జయంతి

బిర్సా ముండా భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. ఇతడు ముండా జాతికి చెందినవాడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝూర్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా. బిర్సా ముండా 1875 నవంబరు 15 ఉలిహాట్, రాంచీ, జన్మించారు. 1900 9జూన్ రాంచీ జైలు లో మరణించారు. బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనది. బిర్సా ముండా, నవంబర్ 15, 1875, గురువారం రోజున జన్మించాడు. అప్పట్లో ఆచరణలో ఉన్న ముండా ప్రజల ఆచారం ప్రకారం ఆయన పుట్టిన రోజును బట్టి పేరు పెట్టారు. జానపద గేయాలలో కూడా ఈయన జన్మస్థలం ఉలిహాటు లేదా చల్కడ్ అన్న అయోమయం నెలకొన్నది. బిర్సా తండ్రి సుగణ ముండా జన్మస్థలం ఉలిహాటు. ఉలిహాటులో బిర్సా అన్న కొమ్టా ముండా నివసించి ఉండటం వల్ల, ఆయన ఇల్లు ఇంకా అక్కడ శిథిలావస్థలో ఉండటం వల్ల, ఈయన ఉలిహాటులో జన్మించాడన్న వాదన ఉంది. బిర్సా తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మి హాటు, మరియు అతని తమ్ముడు, పస్నా ముండా, ఉలిహాటును వదిలి కూలిపని కోసం బీర్బంకీ వద్ద ఉన్న కురుంబ్దాలో స్థిరపడ్డారు. కురుంబ్దాలో, బిర్సా అన్న కొమ్టా, మరియు అక్క దస్కిర్ పుట్టారు. అక్కడి నుండి బంబాకు తరలి వెళ్ళింది. అక్కడే బిర్సా అక్క చంపా మరియు బిర్సా పుట్టారు. బిర్సా ముండా గుర్తుగా రాంచీలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయంగా పేరు దీనికి పెట్టడం జరిగింది.





# ఏపీలో మళ్లీ మహాకూటమి అడుగులు

విజయవాడ, నవంబర్ 14, ఏం మాట్లాడుకున్నారు ? ఏ నిర్ణయం తీసుకున్నారు ? అన్న మాటలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు తెలంగాణ రాజకీయాల్లోనూ ఆసక్తిని రేపుతున్నాయి. దాదాపు 8 ఏళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీని కలిసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి మీడియాతో మాట్లాడిన మాటలే కాదు.. ఏపీ సీఎం వైఎస్ జగన్, ప్రధాని మోదీ సభలో అన్న మాటలు కూడా రాజకీయవర్గాల్లో హీటు పెంచేస్తున్నాయి. వీరి మాటల వెనక ఉన్న అర్థం ఏంటిరా బాబూ అని ఎవరికి వారే లెక్కలు తీస్తున్నారు. కొన్ని రోజుల కిందట జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరలోనే ఆంధ్రా రాజకీయ ముఖచిత్రం మారుతుందని ప్రకటించారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అవడమే కాకుండా అధికార పార్టీకి ఇక నా దెబ్బ ఏంటో రుచి చూపిస్తానని చెప్పు చూపించి పవన్ కళ్యాణ్ సమాధానమిచ్చారు. ఈసారి మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా వైసీపీనీ ప్రతీ విషయంలోనూ ఇరుకునపెడుతూ యుద్ధానికి సమరశంఖం పూరించారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారు కావడం, జనసేన అధినేతకు ప్రత్యేకంగా పిలుపు రావడంతో పవన్ కళ్యాణ్ చెప్పిన రాజకీయ ముఖచిత్రం మాటలు రాష్ట్ర ప్రజలకు గుర్తుకువచ్చాయి. దాదాపు అరగంటకు పైగా ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్ మధ్య చర్చలు జరిగాయి. అయితే వీరిద్దరూ ఏం మాట్లాడుకున్నారు అన్నదానిపై ఇటు బీజేపీ నుంచి కానీ అటు పవన్ కళ్యాణ్ కానీ స్పష్టమైన క్లారిటీ ఇవ్వలేదు. కానీ ఏపీకి మంచి రోజులు వస్తాయన్న మాటలపైనే రకరకాల అర్థాలు తీస్తున్నారు. 2014లో జనసేన ఎన్నికల్లో పోటీ చేయలేదు. బీజేపీకి మద్దుగా నిలిచి టీడీపీ, వైసీపీలకు వ్యతిరేకంగా పనిచేసి ప్రభావం చూపింది. అయితే కమలం పార్టీకి మాత్రం ఎప్పటిలానే ఆ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోయినా కొంత లాభం జరిగింది. టీడీపీ అధినేత చంద్రబాబు నవ్యాంధ్రకు సీఎం అయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసినా ఒక్క సీటుతో సరిపెట్టుకుంది. వైసీపీ ప్రభంజనం ముందు టీడీపీ, బీజేపీ- జనసేన కొట్టుకుపోయాయి. అప్పటినుంచి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు విపక్షాలు ఉన్నా, సీఎం జగన్ పాలన తీరుని ఎండగట్టే విషయంలో మాత్రం టీడీపీకి జనసేన అండగా ఉంటూ వచ్చింది. చంద్రబాబు దత్త పుత్రడన్న అధికారపార్టీ ఆరోపణ నిజమనేలా మొన్నా మధ్య పవన్ - టీడీపీ అధినేత భేటీ కావడం, పొత్తులపై త్వరలోనే క్లారిటీ ఉ ంటుందని చెప్పడంతో 2024 ఎన్నికల్లో టీడీపీ - జనసేన కలిసి పోటీ చేస్తాయని దాదాపు ఖరారైంది. అంతేకాదు బీజేపీ రోడ్ మ్యాప్ ఇవ్వకపోవడం వల్లే టీడీపీతో కలిశానని ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ చెప్పాడో అప్పటి నుంచే రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. అయితే ఇప్పుడు ప్రధాని మోదీ పవన్ ని కలవడం వెనక పొత్తు మ్యాటరే ఉందన్న వాదన రాజకీయవర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది.ఏపీ సీఎం వైఎస్ జగన్ పాలన, వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు బీజేపీ నేతలు ప్రధాని మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విన్నవిస్తున్నారు కాబట్టి, ఇప్పుడు ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ చెప్పాల్సిన అవసరం లేదన్నది ఓ వర్గం వాదన. అందుకే బీజేపీతోనే జనసేన కలిసి ఉ ండాలన్న ప్రతిపాదననే వీరి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చిందంటున్నారు. అంతేకాదు రెండు ప్రతిపాదనలను ఫైనల్ చేసినట్లు తెలుస్తోందన్న టాక్ వినిపిస్తోంది.మొదటిది జనసేన ఇటు టీడీపీ అటు బీజేపీతోనూ కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ మోదీ దృష్టికి తీసుకువచ్చారట. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలంటే మూడు పార్టీలు కలిసి పోటీచేయడమే మంచిదన్న వాదన వినిపించినట్లు తెలుస్తోంది. అయితే సీఎం అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ ని నిలబెట్టి ఉప ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ని బలపర్చాలన్న ప్రతిపాదన కూడా వీరి మాటల్లో వచ్చినట్లు తెలుస్తోంది. చంద్రబాబుకి కేంద్రంలో మంత్రి పదవి ఇస్తారన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఊహాగానాలే. వీటికి సమాధానం ఎవ్వరూ చెప్పలేరు. అవును అనేవారు లేరు, కాదు అనే వారు కూడా లేరు. అయితే సీఎంగా పవన్ కళ్యాణ్ ని బీజేపీ ప్రతిపాదిస్తే టీడీపీ ఒప్పుకుంటుందా ? అన్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. అంతేకాదు 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు పార్టీలు డైరక్ట్ గా కానీ ఇండైరక్ట్ గా కానీ కలిసి పనిచేసినా వైసీపీ పార్టీకి గట్టిపోటీ ఇవ్వలేకపోయాయన్నది వాస్తవం. 2014లో వైసీపీ బలమైన ప్రతిపక్షంగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా ఈ మూడు పార్టీలు కలిసి 2024 అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగితే గెలుపు అవకాశాలు అటు ఇటుగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏపీకి త్వరలోనే మంచిరోజులు వస్తాయన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల్లో మరో కోణాన్ని కూడా బయటకు తీస్తున్నారు. ఈ మధ్యనే తెలంగాణ సీఎం కేసీఆర్ ఏపీలో కూడా ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ అధినేత అలా అన్నారో లేదో ఇలా ఇప్పటం గ్రామాన్ని సందర్శించిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఈ ప్రభుత్వాన్ని కూలదొబ్బుతామంటూ ఆవేశంతో మాట్లాడారు. అంటే ఏపీలో కూడా ముందస్తు ఎన్నికలు ఉంటాయా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఎవరి ఆలోచనలు, ఎవరి వాదనలు, ఎవరి ప్రణాళికలు ఎలా ఉన్నా కానీ రానున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం వైసీపీ మళ్లీ ఒంటరిపోరు చేయడం ఖాయమన్నది తేలిపోయింది. అందుకే జగన్ ఎప్పటిలాగానే తన వ్యూహంతో ముందుకు వెళ్తున్నారన్న విషయాన్ని చెప్పకనే మోదీ సభలో చెప్పేశారు. పార్టీలకతీతమైన బంధం మనదంటూ సెంటిమెంట్ తో దువ్వి, మంచి చేస్తే మనసులో పెట్టుకుంటారు.. చెడు చేస్తే గత పార్టీల గతే పడుతుందంటూ పరోక్షంగా హెచ్చరిక చేశారని చెబుతున్నారు. ఈ మాటలు టీడీపీ- బీజేపీలకే కాదు జనసేనకి కూడా వర్తిస్తుందని జగన్ తన మార్క్ రాజకీయాన్ని చూపించాడంటున్నారు. ఈ సారైనా జనసేన పార్టీ పొత్తుల విషయంలో రాజకీయపరిపక్వత చూపిస్తుందా లేదంటే ఎప్పటిలాగానే బోర్లా పడుతుందా అన్నది తెలియాలంటే బీజేపీ - టీడీపీల్లో ఎవరితో కలిసి ముందుకు వెళ్తారన్న దానిపై పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇవ్వవలసి ఉంటుందన్న అభిప్రాయం ఉంది. మోదీ - పవన్ భేటీలో ఏం జరిగిందో వాళ్లే చెప్పాల్సి ఉంటుంది. ప్రధాని ఎలాగూ చెప్పరు. కనీసం పవన్ కళ్యాణ్ అయినా పూర్తిగా వివరంగా చెప్తారా? అంటే అదీ లేదు. ఆయన నర్మగర్భంగానే చెప్పారు. ఇక ఆయన ఆ పార్టీ నేతలు నాదెండ్ల మనోహర్ తోనో, ఇతర నేతలతో షేర్ చేసుకంటే తప్ప భేటీలో చర్చించిన అంశాలు బయటికి వచ్చే అవకాశం లేదు. ఇక ప్రధాని మోదీ, జనసేనాని పవన్ మధ్య జరిగిన చర్చ విషయాలు భయటికి రావాలంటే ఆ రెండు పార్టీలు రాబోయో రోజుల్లో అనుసరించబోయే వ్యూహాలు, ఎత్తుగడలు, పార్టీ ప్రణాళికలు, కలిసి చేయబోయే పోరాటాలు, కార్యక్రమాలపైనే ఆధారపడి ఉంటుంది. అప్పటి వరకూ ఏపీ రాజకీయాలపై మరిన్ని ఊహాగానాలు వెల్తువెత్తుతూనే ఉంటాయి. ముఖ్యంగా పొత్తులపై క్లారిటీ కోసం జనసేన, బీజేపీ, టీడీపీ కసరత్తు చేయనున్నాయి.

## ప్రధాని పర్యటన విజయవంతం

విశాఖపట్నం ప్రధాని మోదీ రెండు రోజు ల విశాఖ పర్యటన విజయవంతం అ యిందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసిం హారావు తెలిపారు.వ్యక్తిగతంగా తన అభ్యర్థన మేరకే విశాఖలో సభ జరిగిం దన్నారు. అనేక ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థా పనలు రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఇస్తు న్న సహకారానికి నిదర్శనమన్నా రు.ప్రధాని పర్యటనలో రైల్వే జోన్ ఉంటుందా లేదా అనే చర్చలు సాగా యని,ప్రధాని రాకకంటే ఒక రోజు ముందే ఈనెల 10న జోన్ ను నిర్ధా రిస్తూ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. రాయ గడ డివిజ న్,విశాఖ జోన్లకు 106 కోట్లు మంజూరు చేశారన్నారు. రైల్వే మంత్రి జోన్ ప్రధానకార్యాలయం ఎక్కడ నిర్మించా లో చర్చించారని, నిర్మాణ ప్రక్రియ త్వ రలోనే మొదల వుతుందన్నారు.బీజేపీ ఏపీ కోర్ కమి టీ నేతలతో ప్రధాని మోదీ సమావేశం లో ఏపీ బీజేపీ అధ్య క్షుడు సోము వీర్రాజును ప్రధాని మోదీ మీ పేరు ఏంటి అని అడిగినట్లు వార్తలు వెలువ డ్డాయని ఈ వార్తలను బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఖండించారు. ఆ కథనాల్లో వాస్తవం లేదన్నారు. అందరినీ పరిచయం చేసుకోవాలని ప్రధాని కోరడంతో సోము వీర్రాజు అలా ప్రారంభిం చారని చెప్పారు.

## అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం

### ఉత్సవ విగ్రహాలను కల్యాణవేదిక వద్దకు మేళతాళలతో తీసుకు వచ్చిన ఉభయదారులు

బద్వేలు పట్టణంలోని రు?పరాంపేట శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మెన్ మడకల రఘురామిరెడ్డి మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు కల్యాణ మహోత్సవంలో శాశ్వత ఉభయ దాతలు వద్దబోయిన ప్రసాద్ రెడ్డి సతీమణి ప్రమీలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.కళ్యాణం లో పాల్గొన్న ఉభయదాతలకు మరియు భక్తులకు స్వామివారి ప్రసాదాలను ట్రస్టుబోర్డు చైర్మన్ మడకల రఘురామిరెడ్డి కమిటీ సభ్యులు మానం శివ పెసల నాగరాజ ఆదూరి రవిశంకర్ రెడ్డి పొగడతోట పెంచలమ్మ తోపాటు పలువురు కమిటీ సభ్యులు అందజేశారు.తెల్లవారుజాము నుండే భక్తులు కార్తీక దీపాలతో శివాలయం చేరుకుని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకొని తమ కోరికలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు సాంబయ్య కొండయ్య పాల్గొన్నారు

## ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ బాలల దినోత్సవం....

కమాన్ పూర్ బాలలసంరక్షణ సంస్థ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు జె సి ఐ జోన్ ట్రైనర్ మగువ లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ లక్ష్మీవాని మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ133 వా పుట్టినరోజు సందర్భంగానెహ్రూ కి చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవం గా జరపడం జరుగుతుందని ఆయన భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పిల్లలకు స్వీట్లు చాక్లెట్లు తినిపించి వారు గొప్పవారుగా ఎదగాలని బాగా చదవాలని తనవంతుగా ఈ పిల్లలకు సహాయం చేస్తానని తెలిపారు. మరొక విశిష్ట అతిథి తెలంగాణ ఉద్యమ నేత మాజీ పోలీస్ మాజీ ఎంపిటిసి దళిత రత్న దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ చాలా నిజాయితీపరుడు అని చెప్పడానికి చిన్న ఉదాహరణ తన ఇంట్లో పనిచేసే పనిమనిషి తన కొడుకుకు ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించండి అని అడిగితే అమ్మ నేను ఈ భారతదేశానికి ప్రధానిని కావచ్చు. కానీ అది వారి ప్రతిభను బట్టి వారు రాసే పరీక్షను బట్టి ఉ ద్యోగం వస్తుంది. నేను ఇలా రికమెండ్ చేసి ఉద్యోగం ఇప్పిస్తే వేరే వారికి అన్యాయం చేసిన వాడిని అవుతాను. కాబట్టి నీకు నీ కొడుక్కి నేను ఉద్యోగం ఇప్పించలేను అని తన యొక్క నిజాయితీని తెలపడం జరిగింది. ఇలాంటి గొప్ప నాయకుడి నీతి నిజాయితీలు ఇప్పటి నాయకులకు ఆదర్శమని పిల్లలు కూడా మీరు చాలా గొప్పగా ఎదిగి ఈ దేశానికి భావి భారత పౌరులుగా ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజన్న భూలక్ష్మి జునబాల సమ్మన్న యాదవ్ నారకట్ల క్రాంతి కుమార్ లక్ష్మి ఓంకార్ విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ బాగ్ ఒప్పందం అమలుకై నవంబర్ 16న జరగబోయే ... జయప్రదం చేయండి




గోనెగండ్ల నవంబర్ 14 ఈనెల 16న జరగబోయే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీమ విద్యార్థి సంఘం ఏమిగనూరు తాలూకా కార్యదర్శి సద్దాం మాట్లాడుతూ రాయలసీమ అంటేనే రకరకాల ఆలోచనలు మనం మొదలు స్ఫూర్తిస్తాయి ఒకరికి విజయనగర సామ్రాజ్య వేదం గుర్తుకు వస్తే మరొకరికి ఫ్యాక్షన్ గొడవలు గుర్తుకొస్తాయి ఇంకొకరికి ఈ ప్రాంతం నుండి ఉమ్మడి విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అలాగే మన దేశానికి గణీయమైన రాజకీయ నాయకత్వాన్ని అందించిన ప్రాంతంగా గుర్తుకొస్తుంది కొద్దిమంది మానవతావాదులకు మాత్రమే ఇక్కడ ఎన్నో శతాబ్దాల నుండి మర్రి ఊడల్లా పాతికపోయిన కరువు వలస నీటి ద్వారా

### సీమ విద్యార్థి సంఘం పిలుపు

సంక్రమించిన వెనుకబాటు పతనం గుర్తుకొస్తుంది అక్కడక్కడ అభివృద్ధిని కోరుకునే రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని రక్షించే సమూహాలు అభివృద్ధి అజెండాలను రూపొందిస్తున్న ఈ ప్రాంతంలోని పెత్తనానికి తోడైన విశేషమైన రాజకీయ అధికారం కలిగిన కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులు ఆ ఆలోచనలు అడ్డుకుంటున్నాయి ఒకవైపు తన స్వార్ధ రాజకీయ భవిష్యత్తు కోసం ప్రాంతం యొక్క వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకుంటూనే మరొకవైపు వంచించా బడుతున్న రాయలసీమ కరువు పీడిత ప్రజలను జీవ క్షవాలుగా మారుస్తున్నాయి స్వతంత్రం సిద్ధించిన తర్వాత కూడా ఈ పరిస్థితి యధావిధిగా కొనసాగుతూ వస్తుంది రాయల కాలాన్ని స్వర్ణ యుగంగా కీర్తించిన ఆశ్రిత కవి పుంగవులు అదే సామ్రాజ్యంలో దారిద్రం తాండవిస్తున్న పేద ప్రజల పక్షాన కనీసం నాలుగు అక్షరాలను రాయలేకపోయారు రాసుకున్న వాడిదే చరిత్ర అంటే ఇదేనేమో స్వాతంత్ర పోరాటం ఈ ప్రాంతంలో కూడా కొనసాగిందన్న దానికి ఆనవాలుగా 1801 లో జరిగిన తేర్నేకల్ పోరాటం 1846లో జరిగిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటం ఈ ప్రాంతంలో స్వతంత్ర కాంక్షను బలంగా నాటాయి ఎవరికి వారుగా కాకుండా కలిసి పోరాడి అభివృద్ధి సాధిద్దామని ఆలోచన క్రమక్రమంగా కోస్తా ప్రాంత వాసులకు వచ్చింది ఈ ఆలోచన మరింత బలపడి సంప్రదింపులు రాయబారాల వరకు వచ్చింది 1937లో నవంబర్ 16 న జరిగిన శ్రీ బాగ్ జరిగినా కూడా కోస్తా పెద్దరికం దీన్ని తుంగలో తొక్కడానికి ఏకమయ్యారు అని వాపోయారు అందుకే సీమ విద్యార్థి సంఘం గా ఈ డిమాండ్ మీ ముందు ఉ ంచుతున్నామని తెలిపారు1. శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేసి శాసనసభలో రాయలసీమకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలి2, రాయలసీమలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే నిర్మించాలి3, మెలిగనూరు వరద కాలువ ఆల్మట్టి బుక్కపట్నం లింక్ కెనాల్ ను నిర్మించాలి4. కృష్ణానది పైన సిద్దేశ్వరం దగ్గర కేంద్ర ప్రభుత్వం నిర్మించే తలపెట్టిన ఐకానిక్ బ్రిడ్జ ను రోడ్ కం బ్యారేజీగా మార్చి ప్రతిపాదన సిద్దేశ్వరం అలుగు నిర్మాణాన్ని ప్రారంభించాలి5. రాయలసీమ అభివృద్ధి కోసం తక్షణమే బుందేల్ఖండ్ ప్యాకేజీ అందివ్వాలి6. ప్రత్యేకమైన ఇండస్ట్రియల్ పాలసీ ఎడ్యుకేషన్ పాలసీలను రూపొందించి రాయలసీమలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి తెలిపారు ఈ కార్యక్రమం లో అందరు విద్యార్తులు పాల్గొని జయప్రదం చేయలని కోరారు

## జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్ మరియు పోస్టర్ ఆవిష్కరణ

నందికొట్కూరు నవంబర్ 17,18 తేదీల్లో జరిగే ఏ.పీ సీ.యం ప్రైజ్ మనీ టోర్నీ ని విజయవంతం చేయండి అని సోమవారం నాడు మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణా రెడ్డి.యం.పీ డీ. ఓ అధ్యక్షత క్రీడా నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి తెలియజేశారు.నందికొట్కూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎం.పీ.డీ.వో శ్రీమతి శోభారాణి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాల సన్నాహక సమావేశంలో ఏ.పీ. సీ.యం ప్రైజ్ మనీ టోర్నమెంట్ బ్రోచర్ మరియు పోస్టర్ ను నందికొట్కూరు మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణా రెడ్డి, ప్రజా ప్రతినిధులు,అధికారులు మరియు క్రీడా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాప్ చైర్మన్ శ్రీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల రూపాయల ప్రైజ్ మనీ తో పురుషులకు మరియు మహిళలకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ జగనన్న క్రీడా సంబరాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ నందికొట్కూరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనాథ్ పెరుమాళ్ల మాట్లాడుతూ మొత్తం మూడు క్రీడాంశాలలో ఈ నెల 17,18 వ తేదీలలో నియోజకవర్గస్థాయిలో వయో పరిమితి తో సంబంధం లేకుండా పురుషులకు మరియు మహిళలకు సెలక్షన్స్ ను పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం లో నిర్వహిస్తున్నామని ఇందులో వాలీబాల్, కబడ్డీలో పురుషులు మరియు మహిళలు పాల్గొనవచ్చని క్రికెట్ లో మాత్రం కేవలం పురుషులు మాత్రమే పాల్గొనాలని తెలియజేశారు. నియోజకవర్గస్థాయిలో సెలెక్ట్ అయిన వారు జిల్లా స్థాయి సెలక్షన్స్ లో పాల్గొనవచ్చు అని తెలిపారు. తిరిగి జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన వారు రాష్ట్రస్థాయి క్రీడలలో జట్టు గా పాల్గొనవచ్చని రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన మరియు సెమీస్ , క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరిన జట్లకు డిసెంబర్ నెల 21వ తేదీన నగదు బహుమతి అందజేయబడుతుంది అని తెలియజేశారు.అనంతరం నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు, ఈ క్రీడలకు ఛైర్మన్ గా ఎంపీడీవో శ్రీమతి శోభారాణి వ్యవహరించనుండగా కన్వీనర్ గా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ , నంద్యాల జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధిగా శాప్ కోఆర్డినేటర్ స్వామి దాసు. రవికుమార్ , స్థానిక క్రీడా సంఘాల తరఫున ప్రతినిధిగా జూడో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బద్దుల శ్రీకాంత్, వాలీబాల్ లో ఎస్కే యూనివర్సిటీ సౌత్ జోన్ క్రీడాకారుడు సూది రెడ్డి రమేష్ రెడ్డి, క్రికెట్ లో జాతీయ క్రీడాకారుడు మాధవరం బాబు. (ఆర్ టీ సి బాబు), కబడ్డీ లో ఎస్కే యూనివర్సిటీ సౌత్ జోన్ క్రీడాకారుడు రాగన్న . మెంబర్లుగా వ్యవహరిస్తారు.×ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ రెడ్డి , తహశీల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ కిషోర్, మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఫైజున్నిస బేగం, మున్సిపల్ కౌన్సిలర్లు లాలు, రమేష్, సీ.ఎస్.ఐ ఎలిమెంటరీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ చరణ్ తేజ, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైఎస్ఆర్ సీపీ నాయకులు జబ్బార్. తదితరులు పాల్గొన్నారు

## జేఎన్టీయూలో డ్యూయల్ డిగ్రీ

కాకినాడ, నవంబర్ 14, తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా డ్యూయల్ డిగ్రీ కోర్సుకు జేఎన్టీయూ శ్రీకారం చుట్టింది. బీటెక్తో పాటు బీబీఏ చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. ఈ మేరకు వారం రోజుల్లో బీబీఏ(డేటా అనలిటిక్స్)లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఇంజినీరింగ్తోపాటు అడ్మినిస్ట్రేటివ్ నైపుణ్యాలు ఉంటే సులువుగా ఉద్యోగాలు పొందే వీలుంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.ఒకేసారి రెండు డిగ్రీలు చేస్తే విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, ప్రాంగణ నియామకాల్లో ప్రాధాన్యంతోపాటు అదనపు క్రెడిట్లు దక్కుతాయని రిజిస్ట్రార్ మంజూర్హుస్సేన్ తెలిపారు. సమయం వృథా కాకుండా బీటెక్ పూర్తయ్యేలోపే రెండు డిగ్రీలు చేతికి వస్తాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి బీబీఏలో మరిన్ని కోర్సులు తీసుకురావాలనే ఆలోచన ఉందని ఆయన వెల్లడించారు.ఏకకాలంలో రెండు డిగ్రీలు చేసిన సామర్థ్యంతో కొలువుతోపాటు ప్యాకేజీ ఎక్కువగా వస్తుందని అధికారులు చెబుతున్నారు. దేశంలో డ్యూయల్ డిగ్రీ కోర్సుల నిర్వహణకు విధి విధానాలను ఈ ఏడాది ఏప్రిల్లో యూజీసీ జారీ చేసింది. ఈ నేపథ్యంలో జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి ఆలోచనల మేరకు ఈ విద్యాసంవత్సరం నుంచే వర్సిటీలో కోర్సును ప్రవేశపెట్టారు.బీబీఏ-డేటా అనలిటిక్స్ కోర్సు వ్యవధి మూడేళ్లు. దీనికి సంబంధించి సిలబస్ సిద్ధమైంది. కోర్సు బోధన వారానికి ఐదు రోజులు ఆన్లైన్, ఒకరోజు ప్రత్యక్ష పద్ధతిలో ఉంటుంది. రాష్ట్రంలో జేఎన్టీయూ అనుబంధ, గుర్తింపు పొందిన కళాశాలల్లోని ఇంజినీరింగ్ విద్యార్థులందరూ బీబీఏ కోర్సు చేయొచ్చు. బీబీఏ-డేటా అనలిటిక్స్ కోర్సు వ్యవధి మూడేళ్లు. దీనికి సంబంధించి సిలబస్ సిద్ధమైంది. కోర్సు బోధన వారానికి ఐదు రోజులు ఆన్లైన్ ఒకరోజు ప్రత్యక్ష పద్ధతిలో ఉంటుంది. రాష్ట్రంలో జేఎన్టీయూ అనుబంధ, గుర్తింపు పొందిన కళాశాలల్లోని ఇంజినీరింగ్ విద్యార్థులందరూ బీబీఏ కోర్సు కూడా చదవొచ్చు.

## జనవరి నుంచి సీపీఎస్ ఉద్యమం

గుంటూరు, నవంబర్ 14, సీపీఎస్ రద్దు పోరాటాన్ని వచ్చే ఏడాది జనవరి నెల నుంచి పోరాటం చేస్తామని ఏపీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ తెలిపింది. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సీపీఎస్ రద్దు కోరుతూ.. సంతకాల సేకరణ చేపట్టారు. నిరసనలు, ర్యాలీలు, ప్రదర్శనలు వంటి వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తామని నేతలు అంటున్నారు. అప్పటికీ దిగిరాకపోతే ప్రభుత్వాన్ని దిగ్బంధిస్తామని తెలిపారు. ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడంతో పాటు విభజన హామీలపై.. విశాఖ పర్యటనలో ప్రధాని మోడీని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షల మేరకు పోరాటనికి సిద్ధం కావాలని.. అందుకు ఉద్యోగ సంఘాలు సైతం కలిసి వస్తాయని చెప్పారు. "ఈరోజు సీపీఎస్ విధానం కూడా కార్పొరేట్లకు లాభం చేకూర్చేవే. గ్యారంటీ లేనటువంటి పెన్న్ అని చెప్తా ఉన్నాం. ప్రభుత్వం పెన్షన్ ను గ్యారంటీ అని చెప్తా ఉంది. అలాగే 33 శాతం ఇస్తామంటుంది. ఇప్పి వరకు ఏ ప్రభుత్వం కూడా ఉద్యమాలు చేస్తామని చెప్తే... హెచ్చరికలు వదిలేసింది తప్ప అరెస్టులు చేయలేదు. ఈ ఒక్క ప్రభుత్వం మాత్రమే కేసులు పెడుతూ భయపెట్టాలని చూస్తోంది. అయితే డిసెంబర్ వరకు ఇందుకు సంబంధించి సంతకాలు సేకరిస్తాం. సీపీఎస్ ఉ ద్యోగి ఇంటింటికీ వెళ్లడం దానితోపాటు పాయాత్రలు చేయడం.. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే జనవరి ఒకటి నుంచి ప్రభుత్వాన్ని నిర్బంధిస్తాం. అవసరమైన ప్రభుత్వాన్ని దిగ్బంధనం చేస్తాం. సీపీఎస్ ను రద్దు చేయాల్సిందే. సీపీఎస్ ను అస్సలే అంగీకరించం" - యూటీఎఫ్సీపీఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ సర్కారు అటకెక్కించినట్లేనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రానికి సంబంధించి అప్పుల వ్యవహారంలో వచ్చిన తాజా పరిణామంతో ఈ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు రాజకీయ నిపుణులు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ - సీపీఎస్ పథకంలో? ప్రభుత్వం, ఉద్యోగల వాటాను చూపించి ఏపీ సర్కారు కొత్త రుణాలను తీసుకోవాలని అనుకుంటోంది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి కూడా పొందింది. రాజ్యసభలో అడిగిన ప్రశ్నపై కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి విషయాన్ని వెల్లడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్లుకు,సెక్యూరిటీ కి పెండింగ్ జీతాలు ఇవ్వాలి

### ఐ ఎఫ్ టి యూ

రాయచోటి ప్రభుత్వం ఆసుపత్రి లొ పని చేస్తున్న సిబ్బంది స్వీపర్లుకు సెక్యూరిటీ కి పెండింగ్ లో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలని ఐ ఎఫ్ టి యూ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రభుత్వం నిర్ణయించిన జీతాలు 16/21 వేలు రుపాయులు ఇవ్వాల్సి ఉ ండగా స్వికర్లకు 10 వేలు రుపాయులు మాత్రమే ఇస్తున్నారన్నారు అలాగే సెక్యూరిటీ లకు. ఎనిమిది వేలు రుపాయులు ఇస్తున్నారన్నారు. అంతేకాకుండా ఈ జీతాలు కూడా నాలుగు నెలల నుండి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ప్రభుత్వ ఆసుపత్రి లో పని చేస్తున్న సిబ్బంది కి స్వీపర్ల సెక్యూరిటీ లను మోసం చేస్తూ వారి కష్టాన్ని దోసుకుతింటున్నా కాంట్రాక్టర్ బాల నాగిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐ ఎఫ్ టి యూ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎ వెంగం రాజు కార్యదర్శి రెడ్డి శేఖర్ కోశాధికారి రామాంజనేయులు గంగయ్య తది తర్లు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో తండ్రికొడుకులు మృతి

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందారు. తల్లి కూతురుల పరిస్థితి విషమంగా వుంది. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సూపరెండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ మడే రమేష్, అతని భార్య ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి ప్రసన్న లు ఇద్దరు పిల్లలుతో కలిసి విశాఖ నుండి పలాస వస్తుండుగా కార్ ప్రమాదం జరిగింది. జిల్లాలోని నందిగామ మండలం పెద్దినాయుడు పేట గ్రామ 16వ నెంబర్ జాతీయ రహదారి పై అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుక నుంచి వస్తున్న లారీ కారును డీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది. కారులో ముందు సీట్లులో ఉన్న తండ్రి కొడుకులు ఘటనా స్థలంలో మృతి చెందారు. తల్లి కుమార్తెల పరిస్థితి విషమం వుంది. అత్యవసర వైద్యనీ కోసం తల్లి కుమార్తె ను విశాఖ తరలించారు.

# అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం



ఉత్సవ విగ్రహాలను కల్యాణవేదిక వద్దకు మేల తాలలతో తీసుకు వచ్చిన ఉభయదారులు వద్దబోయిన ప్రసాద్ రెడ్డి కుటుంబీకులు బద్వేలు పట్టణంలోని రు?పరాంపేట శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మెన్ మడకల రఘురామిరెడ్డి మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు కల్యాణ మహోత్సవంలో శాశ్వత ఉభయ దాతలు వద్దబోయిన ప్రసాద్ రెడ్డి సతీమణి ప్రమీలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.కళ్యాణం లో పాల్గొన్న ఉభయదాతలకు మరియు భక్తులకు స్వామివారి ప్రసాదాలను ట్రస్టుబోర్డు చైర్మన్ మడకల రఘురామిరెడ్డి కమిటీ సభ్యులు మానం శివ పెసల నాగరాజ ఆదూరి రవిశంకర్ రెడ్డి పొగడతోట పెంచలమ్మ తోపాటు పలువురు కమిటీ సభ్యులు అందజేశారు.తెల్లవారు జాము నుండే భక్తులు కార్తీక దీపాలతో శివాలయం చేరుకుని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకొని తమ కోరికలను తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు సాంబయ్య కొండయ్య పాల్గొన్నారు

## కౌతాళంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

**వలసల నివారణకు సీజనల్ హాస్టల్లో తక్షణమే ఏర్పాటు చేయాలి**

**ఆర్ ఏ వీ ఎఫ్**

కౌతాళం :కౌతాళంలోని కార్తీకేయ డిగ్రీ కాలేజీలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ ఏ వీ ఎఫ్) ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థుల ఆకలి పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా, క్రిష్ణ మాట్లాడుతూ అక్షరాస్యతలో మరియు కరువులో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం కౌతాళం అని ఇక్కడ నిత్యం వలసలు వెళ్తూ తల్లిదండ్రుల వెంట పిల్లలను సైతం తీసుకువెళ్లి వారిని చదువులకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కౌతాళంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ లో మరియు మహిళా హాస్టల్ను ఏర్పాటు చేసి పేద విద్యార్థుల విద్యకు తోడ్పాటు అందించాలనిపశ్చిమ ప్రాంతంలో భూమిలేని పేదవారికి భూములు ఇస్తామన్న ముఖ్యమంత్రి హామీని అమలు చేసి వలసలను నివారించాలని వారు అధికారులను నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో మోహన్ రాజన్న వీరేష్ జగదీష్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్వేల్ ఏఐఎస్ఎఫ్ నూతన పట్టణ కమిటీ ఎన్నిక



బద్వేలు , బద్వేల్ సిపిఐ జే.వి భవన్ లో ఏఐఎస్ఎఫ్ బద్వేల్ ఏరియా కార్యదర్శి ఎం అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ సమావేశం లో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు మాట్లాడుతూ....!భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో విరోచిత పోరాటం చేసి స్వాతంత్రం మా జన్మ హక్కు అని చాటి దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల కోసం నిర్విరామ పోరాటం చేస్తూ భారతదేశంలో 86 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అని వారు తెలియజేసారు. అలాగే విద్యార్థి పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల్ని ఈరోజు దేశంలో ప్రజాస్వామ్యం మాటున నియంతృత్వ పోకడలతో విద్యార్థి యువజన, సామాజిక, సాంస్కృతిక చారిత్రాత్మక ,మానవ మనుగడ తో కూడిన జీవన ప్రయాణానికి ఆటంకం కలిగే విధంగా పాలకుల పాలసీలు తయారవుతున్నాయని విద్యారంగాన్ని సమూల మార్పులు తీసుకొని వస్తున్నారు,ఆంక్షలు విధించే విధంగా ప్రభుత్వాల పనితీరు ఉందని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేకుండా ప్రజాస్వామ్య గొంతుకలను కూకటివేలతో నులిమి వేస్తున్నారు, విశ్వవిద్యాలయాల్లో మాట్లాడుతున్న విద్యార్థి నాయకులను జైల్లో వేస్తున్నారు, సామాజిక న్యాయం జరగకుండా విద్యా కాషాయకరణ, విద్యా కార్పొరేట్ సంస్థల కు అమ్మివేస్తూ ఆర్భాటాలు ప్రకటిస్తూ దేశ జీడీపీ శాతంలో ఎంత ఖర్చు పెడుతున్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ నివేదిక ఏం చెబుతుంది అనే అంశాలు పాలకులే అంచనా వేసుకోవాలి అన్నారు,యూనివర్సిటీల కేంద్రంగా డిగ్రీ కళాశాలలో ,ఇంటర్ కళాశాలలో ప్రాథమిక పాఠశాలలో, ఫార్మసీ కళాశాలలో, మెడిసిన్ రంగంలో ఇంజనీరింగ్ కేంద్రంలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్న పాలక ప్రభుత్వాలకు అవి కనబడక అధికార దాహం కోసం విద్యారంగాన్ని అటకెక్కించారు, ఉన్నత విలువలతో కూడిన రాజకీయ వ్యవస్థను రాక్షస క్రీడగా మార్చి అగాంతకులను అందలమెక్కిస్తూ విద్యావ్యవస్థను అంగడి సరుకు లాగా డబ్బు ఉన్న వారికే విద్య లాగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు,దేశంలో రాష్ట్రంలో నియంత పూరిత వాళ్లకు ప్రభుత్వాలకు విద్యారంగ సమస్యలు ఎత్తిచూపుతూ పెద్ద ఎత్తున తిరుగుబాటు జెండా ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్యచరణరూపొందిస్తున్నామని ఆ రకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,సామాజిక రంగాలకు సంబంధించిన మానవ హక్కులను కాపాడే విధంగా చరిత్ర వక్రీకరణ, సాంస్కృతిక వర్గీకరణ వ్యవస్థలో పాలకులు తీసుకువచ్చిన పాలసీలుఏ వర్గ ప్రయోజనాల కోసం కాదని ఎత్తిచూపుతూ భారతదేశం ఒక్కరికి సొంతం కాదని ఎందరో త్యాగధనుల రక్తార్పణ తో సాధించుకున్నదని తెలియజేశారు.నూతనంగా ఎన్నుకున్న ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ భిన్నత్వంలో ఏకత్వంగా ఐక్యతను చాటుతూ అందరికీ విద్యా, వైద్యం ఉపాధి హక్కుల కోసం నిర్విరామం పోరాటం కొనసాగించాలని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ నూతన పట్టిన కమిటీకార్యదర్శిగా:- లక్ష్మణ్అధ్యక్షులుగా:- రవిసహాయ కార్యదర్శులుగా:- బన్నీ,రాజేంద్ర,దీవ,విజయ కుమారిఉపాధ్యక్షులుగా:- మహీ,శివ,హితేష్,మల్లేష్కోశాధికారి:- ప్రభాష్ కమిటీ సభ్యులు:- 10 మంది సాయ్,వెంకటేష్, తేజ,అభిరామ్,నానీ,చరణ్ తదితర్లు పాల్గొన్నారు.

# ఎస్ డి జి హౌస్ హోల్డ్ సర్వే పై అవగాహన.

నందికొట్కూరు: నవంబర్ 14. పగిద్యాల మండలం యందలి అన్నీ సచివాలయంలో గ్రామ వాలంటీర్లకు ఎస్ డి జి హౌస్ హోల్డ్ సర్వే పై అవగాహన కల్పించడం జరిగినది. వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఈ సందర్భంగా సోమవారం నాడు పగద్యాల మండలంలోని కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు ఏఎన్ఎంలు డిజిటల్ సహాయకులు మరియు వెల్ఫేర్ సహాయకులు గ్రామ వాలంటీర్లు పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# అక్రమ వెంచర్ల దోపిడీపై ఆర్డీవో గారు దృష్టిపెట్టాలి


,బద్వేలు బద్వేల్ పట్టణంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ ను అరికట్టి అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వేసి ప్రజలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు శ్రీకృష్ణ మందిరం పక్కన ప్రభుత్వ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వారు తమ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణం దినదినాభివృద్ధి జరుగుతున్న తరుణంలో బద్వేల్ పట్టణంలోని భూములకు అమాంతంగా రెక్కలు వచ్చాయని దీనిని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను మరియు వ్యవసాయ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించి వెంచర్లు వేసి లక్షల రూపాయలకు ప్లాట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని, వీరి మాయలో పడి సొంత ఇంటి కోసం కలగని ప్లాట్లు కొంటున్న సామాన్య మధ్యతరగతి ప్రజలు మోసపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ వెంచర్లను, ప్రభుత్వ భూముల, వ్యవసాయ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డు అయ్యప్ప స్వామి టెంపుల్ మొదలుకొని శ్రీకృష్ణ మందిరం వెనుక వరకు ఉన్న సర్వేనెంబర్ 1156, 57 లోని ప్రభుత్వ భూములలో రోజుకో నిర్మాణం జరుగుతున్నదని, ఈ అక్రమ నిర్మాణాలపై ఆర్డిఓ గారు ప్రత్యేకంగా దృష్టి పెట్టి సామాన్య ప్రజల ఆశలను సొమ్ము చేసుకుంటున్న భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు కోరారు.ఈ ప్రాంతంలో

**దొడ్డిదారిన జరుగుతున్న ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ లకు అడ్డుకట్ట వేయాలి సర్వేనెంబర్ 1156, 57 లలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పర్యటన**



సెంటు పది లక్షలకు పైబడి అమ్ముతూ రెవిన్యూ కార్యాలయాల సెలవు దినాల్లో పనులు చేస్తూ కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ అధికారులు ఈ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఏరియా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, నరసింహ, పివి రమణ, సంజీవ్, ఇమ్మానియేల్, పెంచలయ్య, నాగేష్ నాయకులు బాబు, నాగ సుబ్బయ్య ,సుబ్బారెడ్డి, లక్ష్మణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ ప్రస్థానం..'ఈశ్వర్' టు పాన్ ఇండియా!




రెబల్ స్టార్ కృష్ణంరాజు నటవారసుడిగా సరిగ్గా ఇరవై ఏళ్ల క్రితం అంటే 2002 నవబర్ 11న 'ఈశ్వర్' సినిమాతో ప్రభాస్ నట ప్రస్థానం మొదలైంది. జయంత్ సీ. పరాన్జీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ హీరోగా ప్రభాస్ కు మంచి పేరు తెచ్చిపెట్టింది. కృష్ణంరాజు నట వారసుడిగా తెరంగేట్రం చేసిన ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అవుతాడని భారతీయ సినీ వినీలాకాశంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటాడని ఎవరూ ఊహించి వుండరు. ఈ విషయం ప్రభాస్ కూడా ఊహించి వుండడు. చిన్న హీరోగా 20 ఏళ్ల క్రితం కెరీర్ మొదలు పెట్టిన ప్రభాస్ స్టార్ డైరెక్టర్ రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ సినిమాలతో పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ లని సొంతం చేసుకుని టాలీవుడ్ కు సరికొత్త వెలుగుల్ని తీసుకొచ్చాడు. ఈ సిరీస్ సినిమాలతో టాలీవుడ్ దశను దిశను మార్చిన ప్రభాస్ ఇండియన్ సినిమాలో టాలీవుడ్ ని పతాక స్థాయిలో నిలబెట్టాడు. ఇండియన్ సినిమాలో వున్న ప్రధాన స్టార్లలో ఒకడిగా నిలిచాడు. అంతే కాకుండా భారతీయ సినీ చరిత్రలో పాన్ ఇండియా హీరోగా ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకుంటూ భారతీయ నటుల్లో అత్యధిక స్థాయిలో పారితోషికాన్ని దక్కించుకుంటున్న హీరోల్లో ముందు వరుసలో నిలిచాడు. గడిచిన 20 ఏళ్ల తర సినీ ప్రస్థానంలో ప్రభాస్ దక్కించుకున్న మైలు రాళ్లు ఎన్నో. అయితే అతని కెరీర్ లో ఇప్పటికీ ఎప్పటికీ నిలిచిపోయే సినిమా 'బాహుబలి'. ఈ మూవీతో యావత్ దేశ వ్యాప్తంగా క్రేజ్ ని దక్కించుకున్న ప్రభాస్ ప్రస్తుతం ఆ క్రేజ్ కి తగ్గ సినిమాల్లో నటిస్తున్నాడు.ఎన్ని సినిమాల్లో నటించినా ప్రభాస్ కు 'ఈశ్వర్' ఎప్పటికీ ప్రత్యేక సినిమాగానే నిలిచిపోయింది. ధూల్ పేట యువకుడిగా ప్రభాస్ నటించిన ఈ మూవీ అతన్ని యాక్షన్ హీరోగా నిలబెట్టడం విశేషం. ప్రభాస్ ప్రస్తుతం నాలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో తను నటిస్తున్న తొలి మైథలాజికల్ డ్రామా 'ఆది పురుష్' షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇక ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న 'సలార్' నాగ్ అశ్విన్ తో చేస్తున్న 'ప్రాజెక్ట్ కె' మారుతి డైరెక్షన్ లో చేస్తున్న హారర్ థ్రిల్లర్ చిత్రీకరణ దశలో వున్నాయి.త్వరలో మైత్రీ మూవీ మేకర్స్ వారు ప్రభాస్ తో ఓ భారీ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుడుతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. 'వార్' పఠాన్ చిత్రాల దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ ఈ మూవీని డైరెక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ప్రభాస్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమాలు 'బిల్లా' ఛత్రపతిచ వర్షం మిర్చి బాహుబలి 1 అండ్ 2.

# కేరళ స్టూడెంట్ కోసం పుష్పరాజ్..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ త్వరలో పాన్ ఇండియా వండర్ 'పుష్ప' ఫ్రాంఛైజీ 'పుష్ప 2' కోసం రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన స్నేహితుడి పెళ్లి కోసం ఫ్యామిలీతో కలిసి దక్షిణాఫ్రికా వెళ్లిన బన్నీ తిరిగి హైదరాబాద్ వచ్చాక 'పుష్ప 2' షూట్ లో పాల్గొనబోతున్నారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ చేసిన ఓ మంచి పని తాజాగా కేరళకు చెందిన ఓ కలెక్టర్ కారణంగా బయటపడింది. వివరాల్లోకి వెళితే.. హీరో అల్లు అర్జున్ కు కేరళలోనూ అభిమానులు



వున్న విషయం తెలిసిందే.అక్కడి ప్రేక్షకుల చేత మల్లు అర్జున్ అని ముద్దుగా పిలిపించుకుంటున్న బన్నీ ఓ అభిమాని విషయంలో తమ గొప్ప మనసు చాటుకున్నాడు. కేరళలోని అలెప్పీకి చెందిన ఓ విద్యార్థినికి ఆర్థికంగా భరోసాని కల్పిస్తూ బన్నీ అండగా నిలిచారు. తండ్రిని పోగొట్టుకుని ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ఓ నర్సింగ్ స్టూడెంట్ చదువుకు అయ్యే ఖర్చుని అంతా తానే భరించడానికి అల్లు అర్జున్ ముందకొచ్చారు. అయితే ఆ వివరాలు ఇన్ని రోజులు సీక్రెట్ గానే వుంచారు.రీసెంట్ గా అలెప్పి కలెక్టర్ కృష్ణతేజ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ తో అల్లు అర్జున్ చేస్తున్న సాయం బయటకు వచ్చింది. ఈ విషయం తెలిసిన అభిమానులు నెటిజన్ లు హీరో అల్లు అర్జున్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'మనం చేసే పనిలో మంచి కనిపించాలి తప్ప మనిషి కనిపించాల్సిన అవసరం లేదు' అని ఓ సినిమాలో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్ లను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. అలెప్పి కలెక్టర్ కృష్ణతేజ నర్సింగ్ స్టూడెంట్ కి బన్నీ సాయం అందించడంపై ఆసక్తికరమైన కథనాన్ని రాసుకొచ్చారు.'కొన్ని రోజుల క్రితం నన్ను ఓ నర్సింగ్ విద్యార్థిని కలిసింది. కోవిడ్ తో ఆమె తండ్రి గతేడాదే మరణించారు. ఇంటర్ లో 92 శాతం మార్కులు సాధించినా పై చదువులకు వెళ్లలేని పరిస్థితి ఆమెది. ఆ స్టూడెంట్ కు భవిష్యత్తుపై వున్న ఆశ ఆత్మ విశ్వాసం ఆమె కళ్లల్లో స్పష్టంగా కనిపించాయి.నర్సింగ్ చేయాలనేది ఆమె కల. 'వి ఆర్ ఫర్ అలెప్పి' ప్రాజెక్ట్ లో భాగంగా ఆమెకు సాహాయం చేయాలనుకున్నాం. అయితే మెరిట్ కోటాలో దరఖాస్తు చేసుకునే సమయం ముగిసింది. మేనేజ్ మెంట్ కోటా కోసం ప్రయత్నించగా కట్టనమ్ లోని సెయింట్ థామస్ నర్సింగ్ కాలేజీలో సీటు లభించింది.అయితే అందుకు ఓ స్పాన్సర్ అవసరం. ఫేవరేట్ స్టార్ అల్లు అర్జున్ కు ఈ విషయం చెప్పా..ఆయన వెంటనే స్పందించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజుతో సహ అన్ని ఖర్చులు ఆయనే భరిస్తానన్నారు. స్టూడెంట్ జాయిన్ అయిన మరుసటి రోజు నేను కాలేజీకి వెళ్లా.. తను బాగా చదివి సమాజానికి మేలు చేస్తుందనే నమ్మకముంది' అని తెలిపారు. దీంతో అల్లు అర్జున్ చేసిన సాహం ఇలా బయటపడింది.

# మెరిసేటి జాబిలి నువ్వే.. కురిసేటి వెన్నెల నువ్వే..!

బాలీవుడ్ హీరోయిన్స్ లో రెగ్యులర్ గా వార్తల్లో ఉంటున్న బ్యూటీ ఎవరంటే అందరు జాన్వి కపూర్ పేరే చెబుతారు. స్టార్ కిడ్ గా తెరంగేట్రం చేసిన జాన్వి తన ప్రతి మూమెంట్ తో బీ టౌన్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. కేవలం సినిమాలే కాదు తన పర్సనల్ యాక్టివిటీస్ కూడా ప్రేక్షకులకు తెలిసేలా



చేస్తుంది. ఇటీవలే మిలి సినిమాతో వచ్చిన జాన్వి కపూర్ సినిమాలో ఆమె నటన పరంగా మంచి మార్కులే కొట్టేసింది. సినిమాలతో సంబంధం లేకుండా జాన్వి భారీ క్రేజ్ తెచ్చుకుంటుంది. అమ్మడి సోషల్ మీడియా ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే.జాన్వి కనిపిస్తే చాలు కెమెరాలు క్లిక్ అనిపించడమే పనిగా పెట్టుకున్నారు. లేటెస్ట్ గా జాన్వి కపూర్ బ్యూటిఫుల్ లెహెంగా తో మెరుపులు చిందించింది. షిమ్మెరీ లెహెంగా డిజైనర్ వేర్ తో ఎట్రాక్ట్ చేస్తుంది జాన్వి కపూర్. ఈమధ్యనే సోషల్ మీడియాలో తను సరదాకి మాత్రమే ఫోటో షూట్స్ షేర్ చేస్తానని వాటి వల్లే తన ఈ.ఎం.ఐ లు కడుతున్నా అని కామెడీ చేసిన జాన్వి మరోసారి తన గ్లామర్ తో ఫాలోవర్స్ కి కిక్ ఇచ్చింది. ఫోటో షూట్స్ అంటే స్కిన్ షో మాత్రమే కాదు ఇలా నిండా కప్పుకుని కూడా అందాలను ప్రదర్శించొచ్చు అని చెబుతుంది జాన్వి కపూర్.శ్రీదేవి కూతురుగా సినిమాల కన్నా సోషల్ మీడియా ఫాలోవర్స్ తో మాత్రం తన ఫాం కొనసాగిస్తుంది జాన్వి. ఇక జాన్వి లేటెస్ట్ ఫోటోలు చూసి మెరిసేటి జాబిలి నువ్వే.. కురిసేటి వెన్నెల నువ్వే అంటూ ఫాలోవర్స్ ప్రణయ గీతాలు పాడటం కామన్ అని చెప్పొచ్చు.అంతేకాదు జాన్వి అసలు నీకిది ఏమన్నా బాగుందా నువిలా రెచ్చిపోతే మా లాంటి కుర్రాళ్ల పరిస్థితి ఏంటని అంటూ చిలిపి కామెంట్స్ చేస్తున్న ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అయితే ఎవరేమి అనుకున్నా అనుకోకపోయినా జాన్వి మాత్రం తన లెక్క తనదే అనేలా ఓ రేంజ్ లో దూసుకెళ్తుంది.ఇక సౌత్ సినిమాల మీద జాన్వి ఆసక్తి అందరికి తెలిసిందే.

# అక్తర్, షమీ మధ్య 'కర్మ' వివాదం.. రియాక్ట్ అయిన అఫ్రిది




మెల్‌బోర్న్: పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయెబ్ అక్తర్, టీమిండియా ఫాస్ట్ బౌలర్ షమీ మధ్య ట్విట్టర్‌లో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. మెల్‌బోర్న్‌లో జరిగిన టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో పాకిస్థాన్ జట్టు ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే పాక్ ఓటమిపై అక్తర్ స్పందిస్తూ పగిలిన గుండె ఎమోజీని ట్వీట్ చేశాడు. ఆ ట్వీట్‌కు షమీ రియాక్ట్ అయ్యాడు. సారీ బ్రదర్, దీన్ని కర్మ అంటారని షమీ రిప్లై ట్వీట్ చేశాడు. అయితే షమీ చేసిన ట్వీట్‌కు అక్తర్ కూడా రిప్లై ఇచ్చాడు. సున్నితమైన ట్వీట్ ఎలా చేయాలో తెలుసుకోవాలంటూ షమీకి మరో ట్వీట్ చేశాడు. పాక్ ఓడిన తీరుపై కామెంటేటర్ హర్షాబోగ్లే చేసిన కామెంట్‌ను ఆ ట్వీట్‌లో చెప్పాడు. అక్తర్, షమీ మధ్య జరిగిన ట్వీట్ జగడంపై పాక్ మాజీ బౌలర్ షాహిద్ అఫ్రిది స్పందించాడుమాజీ క్రికెటర్ అక్తర్, బౌలర్ షమీలు ఒకరిపై ఒకరు అలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. క్రికెటర్లు దూతల్లాంటివారని, ఇండియా-పాకిస్థాన్ మధ్య ఉన్న వైరాన్ని క్రికెటర్లు పోగొట్టాలని, ఇలాంటివి జరగకూడదని, ఎందుకంటే అది ప్రజల మధ్య ద్వేషాన్ని పెంచుతుందని అఫ్రిది అన్నాడు. మనమే ఇలా చేస్తే సాధారణ ప్రజలు, చదువుకోని వారు ఎలా ప్రవర్తిస్తారని ప్రశ్నించారు. బంధాల్ని పెంచుకోవాలని, క్రీడల ద్వారా ఆ బంధం ఎప్పటికీ బలపడుతుందని, భారత్‌తో ఆడాలని ఉందని, వాళ్లు పాక్‌లో టూర్ చేయాలని అఫ్రిది తెలిపాడు. సామా టీవీతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# టీ20ల్లో కింగ్ కోహ్లీ మరో ఘనత.. రెండు వరల్డ్ కప్‌లలో టాప్ స్కోరర్‌గా రికార్డ్

హైదరాబాద్: టీమ్ఇండియా స్టార్ బ్యాట్స్‌మెన్ కింగ్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. రెండు టీ20 ప్రపంచకప్‌లలో అత్యధిక పరుగులు చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. తాజాగా ముగిసిన పొట్టి ప్రపంచకప్‌లో భారత్ సెమీఫైనల్‌లోనే నిష్క్రమించినప్పటికీ.. విరాట్ కోహ్లీ మాత్రం టాప్ స్కోరర్‌గా టోర్నీని ముగించాడు. ఆరు ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. 98.66 సగటుతో 296 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు అర్ధ సెంచరీలు ఉ ఒడటం విశేషం. ఇందులో పాకిస్థాన్‌పై నమోదుచేసిన 82 (నాటౌట్) కూడా ఉన్నాయి. 2014లో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో కూడా విరాట్ టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 106.33 సగటుతో 319 పరుగులు చేశారు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**